17వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,6 జూన్ 2024



## అందరికీ అభినందనలు : జిల్లా ఎస్‌పి మేరి ప్రశాంతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులనుజిల్లాఎస్పీ మేరీ ప్రశాంతి అభినందించారు. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను,పోలీస్ సిబ్బంది వారికి కేటాయించిన విధులపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, సమయస్ఫూర్తిగా వారి విధులు నిర్వహించడం వల్లనే జిల్లా వ్యాప్తంగా ఏటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించగలిగామన్నారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే బండారు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ఎన్నికల ఫలితాలలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును,నారా లోకేష్‌ను మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పార్లమెంట్ సభ్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ను,ఆచంట శాసన సభ్యులుగా ఎన్నికైన పితాని సత్యనారాయణకు కూడా బండారు శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రశాంత వాతావరణంలో

# ఓట్ల లెక్కింపు పూర్తి

- సహకరించిన అందరికి ధన్యవాదాలు
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఓట్లలెక్కింపు ప్రక్రియ సజూవుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ వారి విధులు సక్రమంగా నిర్వహించారన్నారు.ఎన్నికల నిర్వహణలో పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఇతర పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహంచడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు, రెవిన్యూ శాఖాధికారులు,సిబ్బంది,జిల్లా అధికారులు,నోడల్ అధికారులు,ఎఆర్‌ఓలు,సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు,మైక్రోఅబ్జర్వర్లు,ఇఆర్‌వోలు,అన్ని రకాలనిఘాస్వాడ్లు,సెక్టార్ అధికారులు,జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు,మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు,యంపిడివోలు, తదితరులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.







### చంద్రబాబు,లోకేష్‌ను కలిసిన

# ఉమ్మడి ప.గో. జిల్లా నేతలు



**ఏలూరు,సూర్య బ్యూరో :** ముఖ్యమంత్రిగా మరోసారి పదవీ బాధ్యతలు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని బుధవారం ఆయన నివాసంలోఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎంపీ,ఎమ్మెల్యేలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పలువురు చంద్రబాబు ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నిక జరిగిన తీరును,ఓట్ల లెక్కింపులో వచ్చిన మెజారిటీల వివరాలు తెలిపారు. వెలగపూడిలోని క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి వెంకట్రామయ్య(చంటి) కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే నారా లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు, పోలీస్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామ లక్ష్మి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ,ఆరిమిల్లి రాధాకృష్ణ తదితర అనేకమందినాయకులు, ఎంపీ, శాసనసభ్యులు పార్టీ అధినేతలను కలిసి అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఉపాధిహామీ కింద 4,500 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం
- కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణపరిరక్షణ మన అందరి బాధ్యతగా మొక్కలునాటాలన్నారు.కాలుష్యాన్నినివారించి పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఏలూరు జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం కిందడ్వామా ఆధ్వర్యంలో 4,500ఎకరాల్లోపండ్లమొక్కలు పెంచాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా 3 వేల ఎకరాలను గుర్తించి అంచనాలు తయారు చేశారన్నారు. ప్రహరిగోడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, సంస్థల్లో పండ్ల మొక్కలు పెంపకానికి ప్రతి మండలంలో విద్యాసంస్థలు గుర్తించి అంచనాలు తయారుచేయడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా పంచాయితీ, ప్రభుత్వ భూముల్లో మొక్కలుపెంపకానికి45ఎకరాలు గుర్తించామన్నారు. రోడ్లు వెంబడి, కాల్వగట్ల వెంబడి 75 కి.మీ మేర మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకున్నామన్నారు. పాడి పశువులు కలిగిన రైతులకు గడ్డిపెంపకానికి 225 ఎకరాలు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామాపిడిఎ.రాము,కలెక్టరేట్ఎవో కె.కాశీవిశ్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కామినేనికి శుభాకాంక్షలు తెలిపిన దళిత నేత బాబురావు



**కైకలూరు,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా మరోసారి ఎన్నికైన డాక్టర్ కామినేని శ్రీనివాస్ ని మర్యాద పూర్వక ంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మాల మహానా డు,అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ సేవా జగన్ బాబురావు. కైకలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కల విజయ్ కుమార్,బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన చంద్రబాబు నాయుడుకి, పవన్‌కళ్యాణ్‌కి, బిజెపి నాయకులకు శుభాకాంక్షలు.కైకలూరు నియోజకవర్గం పుట్టిన తరువాత ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో మెజార్టీతో గెలిచిన కామినేని శ్రీనివాస్ కులమత బేధం లేకుండా ప్రజలను అక్కున చేర్చుకునే వ్యక్తి అని,ఎన్నడూ ఎవరి మీద కక్ష సాధింపు అంటే ఏమిటో తెలియని వ్యక్తి అని అన్నారు.అదే బాటలో నడుస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు బైరవపట్నంకు చెందిన చాపరాల దుర్గాప్రసాద్ అని వారిద్దరికీ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరేళ్ల శ్రీను, మణికొండ నాని ,అద్దంకి కృష్ణ, కురెళ్ళ దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్:**జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా ఎన్నికలు ముగింపునకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఇంతకుముందు పోలింగ్, ఇప్పుడు కౌంటింగ్ అత్యంత సజావుగా ముగిసిందన్నారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం హెూమ్ వోటింగ్, పోస్టల్ బ్యాలెట్, ఈవిఎంల ద్వారా పోలైన ఓట్లను భీమవరంలో ఏర్పాటుచేసిన రెండు కౌంటింగ్ కేంద్రాలలో అన్ని రకాల భద్రతా చర్యల నడుమ ఎన్నికల పరిశీలకులు,ఆర్వోలు,రాజకీయ పార్టీల అభ్యర్థులు,ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికల ప్రక్రియకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్‌ఓలు, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది,కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు,జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు,సిబ్బంది ,ఇతరఎన్నికలఅధికారులు,తహసీల్దార్లు, మునిసి పల్ కమీషనర్లు, ఎంపీడీఓలు, సిబ్బందికి ఎన్నికల అబ్జర్వర్లకు,జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహణకు సహకరించిన అభ్యర్థులు,పోలింగ్ ఏజెంట్లు, రాజకీయ పార్టీలు, సంస్థలు, మీడియాకు ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా, పొరపాట్లకు తావులేని విధంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు కీలక భూమిక పోషించారని,వారి కృషి ఫలితమే త్వరితగతిన ఓట్ల లెక్కింపు ఫలితాలను వెల్లడించగలిగామని స్పష్టం చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసిన ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:**ఎమ్మెల్యేగాఎన్నికైన అనంతరం మంగళవారం రాత్రి నరసాపురం విచ్చేసినజనసేన పార్టీ నాయకుడు బొమ్మిడినాయకర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంసీ మాజీ చైర్మన్ దొండపా టిస్వాములు, బందెల రవీంద్ర, మోసగంటి శేఖర్ బాబు,తాడి సత్యనారాయణ, తెన్నేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య






**పెదవేగి,మేజర్‌న్యూస్:** ఎన్నికలు ఓయువకుని ఆత్మ హత్యకు దారితీసింది. వినోదం జరగాల్సిన ఇంటవిషాదం నెలకొనడంతో ఆకుటుంబం బాధ వర్ణనాతీతంగా మారింది. పెదవేగి మండలం గార్లమడుగు పంచాయతీ సూర్యారావుపేటకు చెందిన యలమంచిలి సూర్య ప్రకాశరావు కుమారుడు ప్రవీణ్ బుధవారం ఉదయంఇంటి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై మృతుని తండ్రి సూర్య ప్రకాశరావు పెదవేగిపోలీస్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. ప్రవీణ్ అప్పులపాలవ్వగా, బుధవారం ఉదయం అప్పు ఇచ్చిన వ్యక్తులు ఇంటికి వచ్చి, సొమ్ముకోసం డిమాండ్ చేసి, వెళ్ళారు. కొంతసేపటికి ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న తోటలోకి వెళ్ళాడు. కుమారుడు ఎంతసేపటికీ రాకపోవడంతో తండ్రి తోటలోకి వెళ్ళి చూడగా, చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. చుట్టుపక్కలవారి సాయంతో చెట్టునుంచి దించగా అప్పటికే ప్రవీణ్(28) మృతిచెందాడు. దీనిపై కేసునమోదు చేశామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అయితే ఈ విషయాన్ని టీడీపీ నేతలపైకి నెట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోం ది. టీడీపీ నాయకులు వేదింపులు కారణంగానే మాపార్టీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని తాజా మాజీఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మీడియా ముఖంగా చెప్పడం గమనార్హం. ప్రవీణ్ రూ.15లక్షలకు పైగా సొమ్మును సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుపై పందెం కాసాడని, వైసీపీ ఓడిపోవడంతో ఆ సొమ్ము మొత్తం పోయింది. దీంతో మనస్థాపానికి గురైన ప్రవీణ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్తులు చెప్పుకుంటున్నారు.

**- ప్రజాలు మిమ్మల్ని ఆశీర్వదించారు...**

**కానితెలుగుదేశం** పార్టీ నేతల వేధింపుల వల్లే ఆత్మ హత్య చేసుకున్నాడని, ఇటువంటి సంఘటనలు తగవని మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి అన్నారు. ప్రవీణ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత ఐదేళ్లు ప్రజలు మిమ్మల్ని ఆదరించారని,ఇప్పుడు మిమ్మల్ని ఆశీర్వదించారని ,దీనితో మీరు మంచి పనులు చేయాలే గాని కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఓట్ల లెక్కింపు ఫలితాలు ఇచ్చిన దగ్గర నుండి అనేక గ్రామాల్లో తెలుగుదేశంపార్టీవారుదాడులకు పాల్పడుతున్నారని అబ్బయ్య చౌదరి ఆరోపించారు.

## పవన్ కళ్యాణ్‌తో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భేటీ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా చిర్రి బాలరాజు గెలుపొందారు. మంగళవారం ఎన్నికల ఫలితాలలో వైసీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మిపై 7935ఓట్ల మెజార్టీతో గెలుపొం దారు. పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ ఎంసూర్యతేజ ధ్రువీకరణ పత్రాన్ని చిర్రిబాలరాజుకు అందజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి సీనియర్ నాయకులు కరాటం రాంబాబుకి జనసేన జిల్లానాయకులుకరాటం సాయి, గడ్డమణుగు రవికుమార్,టిడిపి ఇన్చార్జిబొరగం శ్రీనివాసరావు,బిజెపి టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలకు నాగెలుపుకుకృషి చేసినందుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభినందనలు తెలిపారు. పోలవరం నియోజక వర్గం 1955 సంవత్సరంలో అవతరించింది. అప్పటిలో ఈనియోజకవర్గ జనరల్‌స్థానంగా ఉండేది.1967 సంవత్సరం నుండి ఎస్టీ రిజర్వుడుగా ప్రకటిం చడం జరిగింది. అప్పటినుండి పోలవరం, బుట్టాయిగూడెం మండలాలకు చెందినవారుమాత్రమే ఎమ్మెల్యేలుగా అవకాశం వచ్చేది.జనసేనఅధినేత పవన్‌కళ్యాణ్ వలన జీలుగుమిల్లి మండలం నుండి తొలిసారిగాఎమ్మెల్యేగాగెలిచిచిర్రి బాలరాజు విజయం సాధించారు ఈ విజయంతో జీలుగుమిల్లి మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ పికెట్‌లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి

- ద్వారకాతిరుమల,భీమడోలు పోలీస్ స్టేషన్లు సందర్శన





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి దెందు లూరు మండలం ద్వారకా తిరుమల మండలం,భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు.జూన్ 4వ తేదీన జరిగిన కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పికెట్‌లను సందర్శించి అక్కడ ఉద్యోగ నిర్వహణ చేస్తున్న సిబ్బందికి గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు. ప్రశాంతమైనటువంటి పచ్చని పల్లె గ్రామాలలో ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు పార్టీలపై అభిమానం ఉన్న ప్రజలు వారి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని,ప్రతి ఒక్కరూ గ్రామాలలో కలిసిమెలిసి ఉండాలని,ఎటువంటి సమస్యలుకు బాధ్యులు కాకూడదని కోరారు. గెలుపొందిన అభ్యర్థుల పార్టీల పేరుతో ముందస్తు అనుమతులు లేకుండా ఊరేగింపులుగాని సమావేశాలు కానీ నిర్వహించరాదని బాణసంచా కాల్చరాదని జిల్లా ఎస్పీ కోరారు. సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం అయ్యే విషయాలపై ఎవరూ స్పందించవద్దని ఏదైనా సమస్యలు ఉన్న పోలీస్ వారికి తెలియ చేసిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని,అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి ఎటువంటి అల్లర్లు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైనటువంటి ముందస్తు ప్రణాళికతో ఉద్యోగ నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ,అధికారులకు దిశ దశ నిర్దేశిస్తూ తగిన సూచనలు,ఆదేశాలను జిల్లా ఎస్పీ ఇచ్చారు. జిల్లా ఎస్పీతో పాటుగా ఎస్.బిఇన్స్పెక్టర్‌మల్లేశ్వర రావు,ద్వారకా తిరుమల ఎస్సై,దెందులూరు ఎస్సై,భీమడోలు ఎస్సై,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

